7/2/57

GOLKONDA PATRIKA
HYDERABAD. Dt.

చందాధరలు:
సంవత్సరానికు రు. 25-0-0
అర్ధ „ 13-0-0
మూడుమాసాలకు 6-12-0
సంపుటము 10
సంచిక 31
పేజీలు 4
విడిపత్రిక 0-1-0

హైద్రాబాద్: 7-2-1957 గురువారము

తెలంగాణా జాతీయ దినపత్రిక

# గోలకొండపత్రిక

Estd 1925 Reg H 45.

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

100614

అమ్మకమునకు

విద్యాశాఖాధికారికి పాఠశాలల నుండి సమర్పించవలసిన నెలసరి పట్టిక ఫారములు (తఖ్తా మాహానా) ఇంగ్లీషు భాషలో మా వద్ద దొరుకును.

మేనేజరు
గోలకొండ పత్రిక.

# వరంగల్ పట్టణం అభివృద్ధికి 56 లక్షలతో విస్తృత పథకం



శ్రీ ధేబర్ కు సుస్వాగతం

## నగర నియోజక వర్గాలలో కాంగ్రెసు ప్రచారం

ఇంటింటికి వెళ్ళి కాంగ్రెసుకు ఓటివ్వమని అభ్యర్థన

హైదరాబాదు, ఫిబ్రవరి 6

కాంగ్రెస్ నగర ఎన్నికల కమిటీ చైర్మెన్ పండిత్ నరేంద్రజీ వరసింగ్ ప్రసాద్ జైస్వాల్, వినాయకరావు, నవాబ్ మీర్ అహమ్మద్ అలీఖాన్, బి. రామ్‌దేవ్ మున్న గు కాంగ్రెసు నాయకుల తోటు మలక్‌పేట నియోజక వర్గంలో ప్రతి ఇంటి ఇరవికి వెళ్ళి ఈనెలరలో ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకే ప్రజలు ఓటు ఇవ్వాలిసిన అవశ్యకతను వివరించారు.

కొన్నలకుంటలో ఒక గ్రూపు మీటింగ్ జరిగినది. ఇందు సుల్తాన్ బజారు నియోజక వర్గంనుండి అసెంబ్లీకి పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి కాసు దేవనాయక్ అలియాస్ కిషన్, ఎర్రం సత్యనారాయణగారలు ప్రసంగించారు. ఈ ప్రాంతానికి ఒక ఎన్నికల కమిటీ ఈ సమావేశంలో నిర్వరచబడినది.

యాఖుత్ పురాలో ఒక సమావేశం జరిగింది. అందు అసెంబ్లీకి పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి బ్యారిస్టరు మహాబూబ్ అహమ్మద్‌ఖాన్ ఆ ప్రాంత ప్రజలకు పరిచయం చేయబడినారు.

బస్తీ కాంగ్రెసు కమిటీ అధ్వర్యంలో కేశవగిరిలో ఒక గ్రూపు మీటింగు జరిగినది ఇందు శ్రీ వినాయకరావు, మేయర్ బి. కిషన్‌లాల్, ఎర్రం సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు.

## పోస్టల్ బ్యాలట్ సౌకర్యం

ఎన్నికల డ్యూటీలో ఉన్నవారందరికీ వర్తింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

ఎన్నికల డ్యూటీలో ఉన్నవారందరికీ పోస్టల్ బ్యాలట్ సౌకర్యాన్ని కల్గిస్తూ ఎన్నికల నియమాలు సవరించబడినవి.

ఎన్నికల కమిషన్ ఒక పత్రికా ప్రకటనలో ఈ అంశాన్ని ప్రకటిస్తూ యింతకుముందు ఒక పోలింగ్ స్టేషన్ వద్ద డ్యూటీలో ఉన్నవారికే ఈ సౌకర్యం ఉండేదనీ, యిప్పుడు పోలింగ్ బూత్‌లలోనేగాక యితర రకాల ఎన్నికల డ్యూటీలో ఉన్న ఉద్యోగులందరికీ ఈ సౌకర్యం వర్తిస్తుందనీ పేర్కొన్నది.

FOR
FIRST CLASS DRY CLEANING
ELECTRIC
Washing
Remaining
DRY-CLEANERS

## పౌరసౌకర్యాల కల్పనకై ప్రభుత్వ సహాయ మవసరమని గవర్నర్‌కు విజ్ఞప్తి

### త్రివేది రాక: సనానపత్ర సమర్పణ

వరంగల్, ఫిబ్రవరి 6

"ఆంధ్రరాష్ట్ర స్థాపన, దానికి బలపరచుటలో మీరు చూపిన కార్యదీక్షను తలచుకొన్నప్పుడు, భారత పౌరుల మనసు మనసు దేశపు సైక్యత యందును, అభివృద్ధి సంస్కృతియందును, తేజస్సు భవిష్యత్తు నందును, విశ్వాసము, దృఢతర మగుచున్నది- మీరు జన్మతః ఆంధ్రులు కాకపోయినను ఆంధ్రరాష్ట్ర విశాలమునకై మిక్కిలి పూనికతో కృషి సల్పితిరి- ఈ విధముగ ఆంధ్రులు తమ సంస్కృతిని, తమ యందు నెలకొనియున్న సామర్థ్యమును, భారత దేశీయుల తోడను, వారి యోగక్షేమములతోడను, తమకుగల యనిశాభావ సంబంధమును గుర్తించ గలిగిరి." అని వరంగల్ పట్టణ పురపాలక సంఘ అధ్యక్షులు టి. హయగ్రీవాచారిగారు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎమ్. తిరువేంకటి సన్మాన పత్రాన్ని సమర్పిస్తూ పేర్కొన్నారు.

నేడు గవర్నర్ దంపతులు ఇక్కడికి విచ్చేశారు- కాకతీయ వంతెన సందర్శించబడినది. వీరికి పట్టణ ప్రముఖులు అధికార అధికార క్రమ ఖులమగునంగా స్వాగతమిచ్చారు. పురపాలక సంఘ అధ్యక్షులు మరియు సభ్యులు గవర్నర్‌కు ఈ సాయంత్రం జరిగిన పౌరసన్మాన సభలో సన్మాన పత్రం సమర్పించారు.

"ఆంధ్రప్రదేశ్ గవర్నరులుగా మీరు నిర్వహించ వలసిన గురుతర కార్యతలలో స్థానిక స్వపరిపాలనా సంస్థలను పోషించుట యొకటి. అని సన్మాన పత్రంలో పేర్కొనబడింది కూడా వరంగల్ పట్టణాభివృద్ధికి సంబంధించిన సమస్యలు సన్మాన పత్రంలో ఇలా వివరించబడినవి:

"ఇక్కట మాకుగల సమస్యలలో ముఖ్యమైనవి వసతులై సూతన మగు నిర్మాణాలు కావించుట, పట్టణములోని రహదారులను భూగర్భంలో నుండి పర్యవేక్షించ జేయుట యనునవి అతి ముఖ్యములు- ఈ పట్టణము యొక్క జనాభా నానాటికి వృద్ధి యగుచున్న కారణమున ఇరవై మంచినీటి వసతుల మా యవసరములను తీర్చజాలకున్నది- ఇందుకొరకై సుదూర కాలములో పరిపూర్ణత నొందజాలు నొక పథకాన్ని నిర్మాణ చేయబడినది. ఈ పథకానికి కొరకై ఎనిమిదియారు లక్షల రూపాయల మొత్తము కావలసి యున్నది. ఈ పురపాలక సంఘము వారికేవ కార్యక్రమములు విస్తృతము కావించుకొనుటకు మీదట, ప్రభుత్వం వారు 1956 వ సంవత్సరమునందు కొమ్మిది లక్షల మొత్తమును మంజూరు చేసిరి. ఈ మొత్తము పైవణాళిక యందలి ప్రథమ భాగమునకొనసాగించుటకై ఉద్దేశింపబడింది. కాని మంజూరు చేయబడిన మొత్తముకూడ మాకు లభించక కారణమున తగినది అగిపోయినది. ఘనమైన ఈ పథకానికు అనులు కావించుటకై మాకు కావలసిన సొమ్మును సకాలములో ఇప్పించుట కేర్పాట్లు కావించినచో మేము మీ కెంతయు కృతజ్ఞులమై యుండగలము.

### మురికి పేటల నిర్మూలన

పట్టణము దలి మురికి పేటలను ఉత్పన్నమగుచుయున మరియొక ముఖ్య సమస్య ఈ పురపాలక సంఘము వారిని తలవర పెట్టుచున్నది. చూపులకన హ్యము గను, దుర్గంధ భూయిష్ఠమగను ఉన్న ఈ పేటలను బాగుపరచుటకై మార్పిదల కావించవలసి యున్నది. ఇంతేగాక పట్టణవర్ధకులపై నెలకొన్న మూతన మగు బస్తీలను, పేదవారి కొరకై ఇండ్లను నిర్మాణము కావించు నిమిత్తము పట్టణము వెలపలి ప్రదేశములు వాడుకలోనికి తేవలసిఉన్నది- మురికి పేటలను శుభ్రపరచుటకు కావించవలసిన యత్నములకై యేడు లక్షల రూపాయలు అవసరము. కాని ప్రభుత్వము వారినుండి సహాయము లభించని కారణమున నీ పురపాలక సంఘము బాధాకార్య నిర్వహణమునకై పూనుకొన జాలదైనది.

ఓరుగల్లు పురములో కొన్ని ఇంజనీరింగ్ కళాశాలలు కాని వైద్యకళాశాల కాని నెలకొల్ప వలెనని ఇచ్చటి ప్రజల కోరిక. ఈ విషయము సుదూర్చి వారు తదేవదే తమ యవసరములను అశయములను తెలియచ్చినారు. ఈ యాశయ సిద్ధికై ఈ పురవాసులను స్థానిక ఘనాపాటులు సంఘటితులై యున్నారు. కాని అతి ముఖ్యమగు ఈ సామాజిక సమస్యను గుర్తించి ప్రభుత్వము వారు కూడ తమ కనీయాశ నానంగవలెనని ఈ పురవాసులు కోరుచున్నారు-

అనుదినము వృద్ధి చెందుచున్న ఓరుగల్లువంటి పెద్ద పట్టణములలో నూతన పాంతములకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయుట యనునది అతి ముఖ్యసమస్యగ నేర్పడుచున్నది. నూతనమగు పాంతాలలకు విద్యుచ్ఛక్తి సౌకర్యములు విస్తృతము కావించ తలపడుచుండుటకై మేమెవ్వరిని నిందింపదలచుట లేదు- కాని జిల్లా ప్రాంతములలో నెలకొనియున్న పట్టణములలో ఇతోధిక విద్యుచ్ఛక్తి సమకూర్చుటలో విద్యుచ్ఛక్తి వారవలంబించుచున్న పద్ధతులను పునర్విమర్శ కావించి, మార్చవలసిన యవసర మెంతేనలదని మా మనవి."

### నూతన తంతి తపాలా కార్యాలయాలు

(స్వ. వి)

వరంగల్, ఫిబ్రవరి 6

రెండవ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరములో 35 కొత్త తంతి తపాలాఫీసులు, రెండు తంతి ఆఫీసులు తెరవబడినవని వరంగల్లు జిల్లాలో తపాలా-సూపరింటెండెంటు ప్రతినిధి తెలియపరిచారు.

## అమెరికా వైఖరి

### చౌ ఎన్‌లై తీవ్ర విమర్శ

కొలంబో, ఫిబ్ర 6

మధ్య ప్రాచ్యంలో బ్రిటన్, ఫ్రాన్సుల స్థానాన్ని ఆక్రమించాలను కొంటున్న అమెరికాను చైనాప్రధాని చౌ ఎన్‌లై తీవ్రంగా విమర్శించారు

పెకింగ్‌కు బయలుదేరి వెళ్ళేముందు నిన్న చౌ ఎన్‌లై విలేఖరుల సమావేశాన్ని జరిపి జనరల్ హెలావర్ మధ్యప్రాచ్య పథకం పెల్లడించబడక పూర్వమే తాను అమెరికా సంకల్పాన్ని గురించి పత్రికా విలేఖరులకు చెప్పి ఉన్నానని అయనన్నారు.

జనరల్ హెలావర్ పథకంవలన చివరకు ఎట్టి ప్రయోజనాలూ కలుగకూడదని అయనన్నారు. మధ్య ప్రాచ్యం ఉద్రిక్తతను నిలిపి ఏదో విధంగా దోస్తీ కుదిర్చించు కోవడానికిగాను పశ్చిమ దేశాలు అక్కడి పరిస్థితిని దుర్వినియోగించు కొంటున్నవని చౌ అన్నారు.

చైనాతోపాటు ఆసియా దేశాలు యితర దేశాల సహాయాన్ని వాంఛిస్తున్నవనీ అయితే ఎట్టి షరతులూ లేకుండా అట్టిసహాయాన్ని అందిచేయవలసి ఉంటుందనీ అయనన్నారు. చైనాపట్ల తన వైఖరిని మార్చుకోవలసిందని మన ఆసియా మిత్రులు అమెరికాకు ఎందుకు విజ్ఞప్తి చేయరు? అని అయన అన్నారు. ఆసియా దేశాలు మైత్రి మనం వలపక్షత్వంనుండి ఎంతగానో నష్టపడినాము.

## నేపాల్ మంత్రి మండలి విస్తరణ

ముగ్గురు మంత్రులు, 8 గురు ఉపమంత్రుల నియామకం

ఖాట్మాండు, ఫిబ్రవరి 6

అరుగురు సభ్యులుగల నేపాల్ మంత్రివర్గానికి ఒక మంత్రి యిరువురు స్టేట్ మంత్రులు, 8 గురు ఉపమంత్రులు నిన్న చేర్చబడినారు.

ప్రధాని మంత్రి ప్రసాద్ ఆచార్య నిన్న సింగ్‌దర్బార్‌లో వారి చే ప్రమాణస్వీకారం చేయించారు-రాజధానిలోలేని ఐదుగురు ఉపమంత్రులు మాత్రం యింకా పదవీస్వీకారము కావించలేదు

## మీనన్ గెలుపు భారత వైదేశిక నీతి గెలుపే

బొంబాయి పౌరులకు ప్రధాని విజ్ఞప్తి

బొంబాయి, ఫిబ్ర 6

భారత ప్రభుత్వ విదేశాంగ విధానంపట్ల బొంబాయి ప్రజలతీర్పును స్వీకరించే నిమిత్తమే శ్రీ కృష్ణ మీనన్‌ను బొంబాయినుండి లోకసభకు అభ్యర్థిగా నిలిపాం. విజ్ఞులయిన బొంబాయి పౌరులు శ్రీ మీనన్‌నే సమర్థించి వ్యవహరిస్తారని ఆశిస్తున్నాను" అని ప్రధానిన్రహ్రూ పేర్కొన్నారు.

భారత ప్రభుత్వ ప్రతినిధిగా భద్రతా సంఘంలో ప్రస్తుతంవరకే చేస్తున్న శ్రీ మీనన్ తన నియోజకవర్గంలో పర్యటించే అవకాశముకూడా లేదు గనుక తాను ఈ విజ్ఞప్తిని చేస్తున్నట్లు కృష్ణాని ప్రకటించారు-

మీనన్ గెలుపు భారతవిదేశాంగ నీతిపట్ల భారతీయుల తీర్పు కాగలదని అయన అన్నారు.

### అలహాబాద్‌లో

అలహాబాద్‌లో ప్రధానిని కలుసుకొన్న బ్రహ్మానందరావుయిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ మినహా దేశాభ్యుదయం కార్యక్రమాల నిర్వహణ కార్యకలను సహింపగల సమర్థం మరొకటి లేదని తాను విశ్వసిస్తున్నానన్నారు. అయన కాంగ్రెస్ విజయాలను విపులపరిచారు.

నేడు నెహ్రూ తన సొంత నియోజకవర్గంలో ఉపన్యసించారన్న మాట.

నెహ్రూపట్ల వల్లమాలిన ప్రదర్శన లు జరపబడిన హిందూ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీ ఎల్. జి. ధట్టేను నేడు అలహాబాదు పోలీసులు అరెస్టు చేశారు

## ఆంధ్రప్రదేశ్‌లో సాగుబడిలో ఉన్న భూమి

హైదరాబాద్, ఫిబ్రవరి 6

ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ గమనార్హమైన అభివృద్ధిని చూపిస్తున్నది- ఆహార పంట కింద గల 217 లక్షల ఎకరాలలో కాయధాన్యాలు 33 లక్షల ఎకరాలందుకలిపి మిగతా 184 లక్షల ఎకరాలలో ఇందు సూచించిన 47 లక్షల ఎకరాలలోను ఇందు 28 లక్షల ఎకరాలు పెరుసెనగ పంట కింద ఉన్నది-

## కన్నులుండీ ప్రగతి కనలేని ప్రతిపక్షాలు ఏచూపుతో దేశాన్ని నడిపించగలవు?

### క్రమంగా అభివృద్ధిసాధిస్తున్న కాంగ్రెస్‌ను గెల్పించడం ధర్మం

### శ్రీ కళావెంకట్రావు ఉద్బోధ

(మనవిలేఖిని)

వరంగల్లు, ఫిబ్రవరి 6

గడచిన అయిదేళ్ళలో కాంగ్రెసు ప్రభుత్వం సాధించిన విజయాల కారణంగా ప్రపంచ దేశాల మధ్య ఇండియా గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడించాయి. విజయవంతంగా స్వాతంత్ర్యాన్ని సాధించగలిగినట్లే కాంగ్రెసు శ్రేయోరాజ్య స్థాపన, ప్రజాభ్యుదయ లక్ష్యాలనుకూడా జయప్రదంగా సాధించగలదు. ఇందుకు ప్రజల సహకారం కావాలి.

నిర్మాణాత్మకమైన కృషిద్వారా దేశపు రుణభారమును నడుము లు కట్టాలి అని ఆర్థికమంత్రి శ్రీ కళావెంకట్రావుగారు నిన్న వరంగల్‌లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

వీరితోపాటు మంత్రి శ్రీ మందుముల నర్సింగరావుగారు కూడా పాల్గొన్నారు, అస్వస్థులయివున్న కారణంగా కారు బహిరంగ సభలో పాల్గొనలేక పోయారు

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాశి టి. యస్. మూర్తిగారు బహిరంగ సమావేశానికి అధ్యక్షత వహించారు.

అర్థికమంత్రి తమ ప్రసంగంలో ఈ ఎన్నికల విజయం కాంగ్రెసు విజయమే కాదనీ భారత ప్రభుత్వం అనుసరిస్తున్న వైదేశిక విధానము, నిర్వహిస్తున్న ప్రజాశిక్షల విజయం కూడ అనీ అన్నారు. మనకు సహాయాన్ని మించిన సాయపడు దొరకడని అయన వక్కాణించారు. నిస్వార్థసేవ దేశహితం కన్న తమ తమ పార్టీల హితాన్ని అభిలషించే ప్రతిపక్షాల అభ్యర్థులను కాదనించి కాంగ్రెసును గెలిపించి ఓటుయొక్క విలువను పద్దిని యోగపరచుకొన్నందున దేశ ప్రగతికి తోడ్పడినవారు కాగలరని అయన కిజ్ఞప్తి కావించారు. కాంగ్రెసు గత ఎన్నికలప్పుడు చేసిన వాగ్దానాలను అమలు జరిపిందని అయన అన్నారు.

అయన దేశంలో కృషిని సింహావలోకనంచేస్తూ ఇలా తెలిపారు.

కాంగ్రెసు ప్రభుత్వం ప్రజాహితమైన కనులను చేటినీ చేయలేదని అడి పోనుకనే ప్రతిపక్షాలు ఒక్కసారి సింహావలోకనం చేస్తే బాగుంటుంది. 1947,1957 సంవత్సరాల నాటి చరిత్ర పుటలను తిరగవేస్తే కాంగ్రెసు ప్రభుత్వం దేశ హితం కొరకు దేశాభ్యున్నతి కొరకు పలాంజి పనులను నిర్వహించిందో కన్పడుతుంది- గడచిన కొన్ని సంవత్సరాలు మనదేశానికి అగ్ని పరీక్ష వియ్యాలికి, ఇనుముకు, కర్కశకు పరీక్ష కట్టుకనే బట్టలకు సైతం రేటు ఉండేది, ఆ దుర్దినాలు తొలగిపోయినవి.

విజ్ఞతతో కూడుకున్న నాయకత్వం మనకు లభ్యమయింది కాబట్టే ఆ అగ్ని పరీక్షలనుండి మనదేశం ఉత్తీర్ణమైంది అయితే ఇంతటితో దేశ పరిస్థితులన్నీ తీరనవనాడు విదేశాలలోనూ స్వాతంత్ర్యం పొందిన కొద్ది కాలానికే సమస్యలన్నీ గారడీ లోపలె మాయంకాలేదు.

మనం మన సమస్యలను పరిష్కరించుకోలేకపోయినట్లయితే ఇతరులు మనకు 10 పండ్లలో చూడలేని, చెప్పలేని విశదీకరించి కాంగ్రెసేతర పక్షాలను ఈ ఎన్నికలలో గెలిపిస్తే ప్రజాశిక్షల విజయానికి బదులు వాటిని మూలకే దోహదం చేసిన వారవుతారు. వ్యక్తుల గౌరవాలటుంచి పరిస్థితులకు అర్థవంతమగు గ్రహించి ఓటులపెట్టే మనుల విజయానికి మీ ఓటు ద్వారా కృషి చేయండి."

ఆతరువాత శ్రీయుతులు ఎం. ఎస్. రాజలింగం, జె. లక్ష్మీనారాయణ తత్పక్షులు ప్రసంగించారు

పల్లంపట్ల నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాన్ని తనిఖీ చేసేందుకోసం కొండపల్లిలో శ్రీ కె. వి. రంగారెడ్డిగారు ప్రారంభిస్తారు

### కొత్తగూడెంలో

కొత్తగూడెం, ఫిబ్ర 6

కమ్యూనిస్టుపార్టీలో మనలుగురు ప్రముఖ నాయకులచే రాజీనామా యిప్పించింది. యిటీవలనే ఆంధ్రకమ్యూనిస్టు నాయకులు రాజేశ్వరరావు అందచేసి కాంగ్రెసు ప్రభుత్వం ప్రజాభిప్రాయానికు గౌరవించి కర్కశత్వాన్ని తగ్గించుకొంటుంది. ఇటీవల బస్తీలు కొట్టి వారలాచేసి మంచిని సూచించారు' అటూ పాలకుల నియోజకవర్గ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వెంకటస్వామి ఈనెల మొదటి రోజున కొత్తగూడెంలో బహిరంగ సభలో ప్రసంగిస్తూ తెలిపారు.

## కాశ్మీర్‌లో సమితిదళాల ప్రవేశం అక్రమం

### జనవాక్య పరిస్థితినుండి కదలి కాశ్మీర్ ప్రగమించిందని మీనన్

న్యూయార్క్, ఫిబ్ర 6

భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ కృష్ణమీనన్ గత రాత్రి యిక్కడ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ యిప్పుడు భారత ప్రభుత్వం కాశ్మీర్ సమస్యా విషయంలో ఇంతకు పూర్వం కావించిన వాగ్దానాలకు విరుద్ధంగా ప్రవర్తించడంలేదని ఉద్ఘాటించారు.

భారత ప్రభుత్వం ఇతఃపూర్వం కాశ్మీర్ సమస్యా పరిష్కారార్థం బిక్యరాజ్య సమితిముందు 1948 ఆగస్టు 13 వ తేదినాడుంచిన విజ్ఞప్తి సమనుసరించి ప్రజాభిప్రాయంగా కాశ్మీరులో యుద్ధవిరమణ ప్రతిపాదన, రెండవది సైనికదళాల ఉపసంహరణ మరియు శాంతి సంప్రదింపులు, ఈ రెండు ప్రతిపాదనలమీద సమనుసరించి అటు పాకిస్తాన్ ప్రభుత్వం యుద్ధప్రియులైన పఠానులను, సైనికులను వెనుకకు తిప్పిన అనంతరం భారత ప్రభుత్వం కాశ్మీర్ భూభాగంలో ఉంచిన అత్యవశ్యక సైనిక దళాన్ని ఉపసంహరించుకొనుటకు అంగీకరించిన దని శ్రీ మీనన్ విపులపరిచారు ఇక మూడవ ప్రతిపాదన యీ రెండు ప్రతిపాదనలమీద ఆధారపడియున్న అంశమే ప్రథమ ప్రతిపాదన అంశములను పాకిస్తాన్ అమలు జరుపలేదు. అనగా యుద్ధవిరమణ రేఖా నిర్దేశానంతరమైనా పాకిస్తాన్ తన సైనిక బలాలను కాశ్మీర్ భూభాగంనుండి ఉపసంహరించలేదు కాబట్టి మూడవ ప్రతిపాదన ప్రకారం కాశ్మీర్‌లో జనవాక్య నిర్ణయాదర్శాన్ని తీసుకొను సమస్య ఉత్పన్నమే కాదు అని శ్రీ మీనన్ వ్యాఖ్యానించారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారం బిక్యరాజ్య సమితిద్వారా జరుగుటకు ముందు కాశ్మీర్‌లో సంపూర్ణశాంతి నెలకొల్పబడ వలయునన్న విషయము బిక్యరాజ్య సమితికి తెలియజేయడం కొరకు ప్రత్యేక దళాలు ఈ ప్రాంతానికి పంపించడం అక్రమమేగాక భారతదేశపు సార్వభౌమత్వ పరిధిని కూడా భంగం కలిగించినట్లు కాగలదు గనుక భారతదేశం ఈ ప్రతిపాదనను ఎంత మాత్రం అంగీకరించదని తెల్లపరిచారు.

శ్రీ కృష్ణమీనన్ శుక్రవారంనాడు భద్రతా సంఘంలో పాకిస్తాన్ ఆరోపణలకు సమాధానం ఇస్తూ

## భద్రతా సంఘానికి ఇదిగౌరవ ప్రదంకాదు

### కాశ్మీర్ సమస్యపై చర్చజరిగిన పద్ధతిపై చౌ ఎన్‌లై విమర్శ

కలకత్తా, ఫిబ్ర 6

చైనా ప్రధాని చౌ ఎన్‌లై కలకత్తా పర్యటనను ముగించుకొని నేడు కలకత్తా మీదుగా స్వదేశానికి ప్రయాణమైనారు.

ఇక్కడ ఒక సందేశ ప్రకటన కావిస్తూ కాశ్మీర్ సమస్యను భద్రతా సంఘంచర్చించినదిచూస్తేయాశాలో ప్రతిష్ఠకు భంగకరమేగాని మర్యాదాకరం కాదని చౌ ఎన్‌లై స్పష్టంగా అభిప్రాయం వెల్లడించారు.

మాజీమాటికి యాశాలో చైనా సభ్యత్వాన్ని నిరాకరించడం కూడా అ ప్రపంచసంస్థ ప్రాతిపత్యం పతనానికి దారి తీస్తే విషయమేనని చౌ ఎన్‌లై అన్నారు.

డంపం విమానాశ్రయంలో జరిగిన ప్రత్యేక విందుద్వారా అయన తన సందేశాన్ని రేడియో ద్వారా విస్తరించారు. ఒకప్రశ్నకాయన జవాబిస్తూ కామిన్‌ఫారం పునరుద్ధరణ అవసరం ఏమీ లేదన్నారు

(1) స్నేహ సంబంధాలు, (2) శాంతికి ఏకీభావ వాతావరణం, (3) పరస్పర విషయావగాహన- ఈ మూడూ తన ప్రస్తుత విదేశపర్యటన ఫలితాలని చౌ ఎన్‌లై అన్నారు.

## సోవియట్ బడ్జెట్

### 1957 లో సైనిక ఖర్చుకు 96.7 మిలియర్డు రూబిల్స్

మాస్కో, ఫిబ్రవరి 6

సోవియట్ ఆర్థికమంత్రి అర్సెనిక్ క్వెత్కోవ్ నేడు సుప్రీం సోవియట్ ఉభయ సభల (పార్లమెంటు)లో ప్రసంగిస్తూ 1957 లో సోవియట్ మిలిటరీ ఖర్చులు 96.7 మిల్లియర్డు రూబిల్స్‌కు మించవన్నారు.

ఈ సోవియట్ ప్రభుత్వ ఉపప్రధాని మిఖైల్ పెర్వుఖిన్ 1957 జనవరి సోవియట్ ఆర్థిక ప్రణాళికలపై ఒక నివేదికను ప్రతిపాదించిన తరువాత క్వెత్కోవ్ ప్రసంగిస్తూ 1957 సోవియట్ బడ్జెట్‌లోని ప్రధాన ఖర్చులు రక్షణకు 96.7 మిలియర్డు రూబిల్స్, సాంఘిక సంక్షేమానికి 188.2 మిలియర్డు రూబిల్స్, జాతీయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి 376 మిలియర్డు రూబిల్స్ అని అన్నారు. అందు 131.6 మిలియర్డు రూబిల్స్ పరిశ్రమల అభివృద్ధికి వినియోగించబడును.


శ్రీ కె.బ్రహ్మానందరెడ్డి

స్థానిక పరిపాలనా మంత్రిగారి అభిప్రాయం

నేడే మొదటిసారి డాక్టర్ లుఖ్మాన్ యొక్క హోమం జనతా ఆస్పత్రియన్‌లో నాకండ్లజోడును చేయించుకొను అవకాశము కలిగింది. నేను వారి పనియు హోమం యొక్క ఫలితమునకు చాల సంతోషించినాను. మాటల నందుముగా వారు బీదవారి పట్ల పగమ సలహాఫీస్ యేతీసికుంటారని తెలిసింది. ఇది చాల మంచి విషయము. వారు ప్రసిద్ధిచెందిన ఒకకంటి వైద్య డాక్టరు వంశీయులగుటచే వల్లికాకు వారిని నేను ఎక్కువగా అవసరములేదు. వారెప్పుడును విజయవంతులుగా నుందురుగాక యని అభిలషించుచున్నాను.

సం. గౌరవనీయులగు

కె. బ్రహ్మానందరెడ్డి

ఆంధ్ర ప్రదేశ్ స్థానిక పరిపాలనా మంత్రి.



రిస్టు వాచ్

రు. 8/- మాత్రమే.

15 జాయల్స్ గల స్విస్ కంపెనీ రిస్టువాచ్ గ్యారంటీ షేయిస్‌తో నమూనా రు. 8/- మాత్రమే పోస్టేజి రు 1/1/- ప్రత్యేకము ఈ పథకమును మా అమెరికన్ సైకోమన్ ఫౌంటెన్ కలము ప్రఖ్యాతికొరకు అమలు జరపబడినది.

అంగీకరించనియెడల డబ్బు వాపసు ఇవ్వబడును,

Roman Trading Co
(G H)
P. B 1817 DELHI



జీప్ అమ్మకమునకు

సంప్రదించండి:

డా॥ ఒ. మేష్ రాంచందర్

మెడికల్ ఆఫీసు

దేవరకొండ

జిల్లా నల్లగొండ.



మదీనదర్‌బార్ అగర్‌బత్తి

రిజిస్టర్డ్

అన్నిరకముల బత్తీలకంటే శ్రేష్ఠమైనది


దుర్ముఖి సం॥ మాఘము॥ నక్షత్రము
సూ. 4 40 భర శ 6-41
మ. వ. 3 43 మొ॥ 5-23 వ
రథసప్తమి వైవస్వతకుర్యాది

## హిందూ-ముసల్మాన్-క్రైస్తవ మతములు

బైబిల్ చదువు, దాని మాన్యతను అంగీకరించక పోతే నీవు క్రయిస్తవుడవు కావు. కొరాన్ చదువు, దానిని అంగీకరించకపోతే నీవు ముసల్మానువు కావు. ఈవిధంగా ఆ మతములలోని మతం వుంటున్నది. హిందూ మతం అలా కాదు. రామాయణం కాకుంటే భాగవతం చదువు. ఆదీ కాకుంటే తిరువాచకం చదువు. ఈ విధంగా హిందూ మతం అంటుంది. ఒక వ్యక్తి విశేషం చేత బంధింపబడిన ఏక గ్రంథమే ప్రమాణమని హిందూ మతం చెప్పదు.

—వినోబా.


గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1957 ఫిబ్రవరి 7 గురువారము


## కాశ్మీరు ముఖ్యమంత్రి ప్రకటన

కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ గులాంమహ్మద్ గారు ఢిల్లీ పట్టణములో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు కాశ్మీరులో జనవాక్య నిర్ధారణ యొక్క ప్రసక్తికి ఇక అవకాశము లేనే లేదనియు, పరిస్థితులలో వచ్చిన తీవ్రమైన మార్పుల ఫలితముగా యీ సమస్యను గూర్చి ఆలోచించుటకు గూడ తగిన వాతావరణము లేదనియు స్పష్టముగా వివరించి, వాస్తవ పరిస్థితిని చక్కగా వివరించి యున్నారు.

ఆంగ్లో-అమెరికన్ రాజ్యాల సంఘాధిపత్యము చేత భద్రతా మండలిలో గడచిన సారి ఆమోదింపబడిన తీర్మానము పురస్కరించుకొని, పాకిస్తాన్ కాశ్మీరు నుండి ఉభయ దేశాల సైన్యాలు వెళ్ళిపోవలెననియు, ఐక్యరాజ్య సమితి సైన్యాలుపంపబడి ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యమున జనవాక్య నిర్ధారణ జరుగవలెననియు ఒక విచిత్రమైన తీర్మానముప్రవేశపెట్టి వికిండవాదము చేయుచుండుట ఆశ్చర్యకరము. ఈ తీర్మానము వలన కాశ్మీరులో ఇండియా, పాకిస్తాన్ దేశాల స్థాయి సమానమైనదిగా నున్నట్లు పాకిస్తాన్ భావించుచున్నదని వెల్లడియగుచున్నది. కాని సత్యము పరిశీలించినప్పుడు యీ భావన సరియైనది కాదని ఋజువు కాగలదు. ఎందుకనగా పాకిస్తాన్ ప్రజలమీద దాడి చేసి, అన్యాయముగా ఆ రాజ్యమును కబళించుటకు ప్రయత్నము చేసినది పాకిస్తాన్. పాకిస్తాన్ దాడినుండి కాశ్మీరు ప్రజలను రక్షించుటకు భారత సైన్యాలు అక్కడికి వెళ్ళి దురాక్రమణ దారులను తొలగించి, శాంతి భద్రతలు నెలకొలిపి, ప్రజల అభివృద్ధికి తగిన వాతావరణమును కలుగజేసినవి. అందుచేత పాకిస్తాన్ ఇండియాల స్థాయి ఒకవిధమైనది కాదు. కాశ్మీరు ప్రజలమీద శత్రువుగా పాకిస్తాన్ దండయాత్ర చేసినది; స్నేహితునిగా భారత దేశము కాశ్మీరు ప్రజలను రక్షించినది.

ఐక్యరాజ్య సమితి ప్రతినిధులు కూడ దురాక్రమణను గాంచిన బాధ్యత పాకిస్తాన్ మీద గలదని అంగీకరించినది కాదు. ఈ విషయమై ఐక్యరాజ్యసమితి తీర్మానాలుకలవు ఆ తీర్మానాలలో, పాకిస్తాన్ కాశ్మీరు మీద దురాక్రమణ జరిపినదనియు, మొట్ట మొదలు పాకిస్తాన్ తన సైన్యాలను పూర్తిగా ఉపసంహరించుకొనవలెననియు, తరువాత భారత దేశము తన సైన్యాలలో కొంత భాగము ఉపసంహరించుకొని, శాంతి భద్రతలకు అవసరమైనంత సైన్యమును అక్కడ ఉంచవచ్చుననియు, శాంతిభద్రతలను కాపాడుబాధ్యత భారత ప్రభుత్వము మరియు కాశ్మీరు ప్రభుత్వాలు మీద కలదనియు, యీ ఉభయ ప్రభుత్వాల ఆధ్వర్యమున జనవాక్య నిర్ధారణ జరుగవలసి యుండుననియు స్పష్టము గావించబడినది. ఇటువంటి పరిస్థితిలో పాకిస్తాన్ వాదము అన్యాయముగా ప్రవేశించి ఇంటిలో కొంత భాగమును ఆక్రమించుకొనిన దొంగను, ఆస్తిలో హక్కు కలిగించవలెనను వాదము వలెనున్నది.

ఈ విధముగా ఐక్యరాజ్యసమితి చేసిన నిర్ణయమును పాటించక, ఆ తీర్మానాలను పాకిస్తాన్ బుట్టదాఖల్ చేసినది. అటువంటి పరిస్థితిలో కొంత కాలము పాకిస్తాన్ సైన్యాల ఉపసంహరణకు యెదురు చూచి, అది జరుగనందువలన, కాశ్మీరులో రాజ్యాంగ పరిషత్తు నెలకొల్పబడి, అంతకుముందు కాశ్మీరు రాజు చట్టసమ్మతముగా ఆ రాష్ట్రమును భారత యూనియన్‌లో ప్రవేశించుటకు తెలిపిన అంగీకారమును యీ రాజ్యాంగ పరిషత్తు ద్వారా ప్రజలు ఆమోదించినారు. అందుచేత ఇప్పుడు యీ సమస్య లేనేలేదు. ఇప్పటి సమస్య ఒకటే. తాను అన్యాయముగా ఆక్రమించుకొనిన కాశ్మీరు భూభాగమును పాకిస్తాన్ వెంటనే వదలివేసి, తన సైన్యాలను ఉపసంహరించి ఆప్రాంతమును భారత యూనియన్‌కు అప్పగించవలెను. ఇదియే ప్రస్తుత సమస్య.

ఇందుకు బదులుగా గడచిన సంవత్సరాలలో విదేశాలలో సైనిక కూటాలను, రక్షణ సంఘాలను యేర్పాటు చేసికొని పాకిస్తాన్ భారత దేశముతో అన్యాయముగా కయ్యానికి కాలుదువ్వుచున్నది. అమెరికా నుండి దిగుమతి చేసికొనిన ఆయుధాల బలముతో కాశ్మీరును అధర్మముగా కబళించుటకు పాకిస్తాన్ ప్రయత్నించుచున్నది. ఒకవెపున పాకిస్తానుకు ఆయుధాలు సంధరాచేసి, ఇంకొకవెపున ఐక్యరాజ్య సమితిలో ఇంతకు ముందు ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాలకువ్యతిరేకముగా పాకిస్తాన్‌కు అక్రమ సహాయము గావించుచున్న ఆంగ్లో-అమెరికన్ రాజ్యాలు కాశ్మీరు సమస్యను వాస్తవ దృక్పథములో ఎరిశీలింపక తమ రాజకీయప్రయోజనాల కొరకు వినియోగించుట అత్యంత శోచనీయము. పాకిస్తాన్ అవతరణ జరిగి ఇప్పటికి తొమ్మిది సంవత్సరాలు జరిగినప్పటికినీ, అక్కడ ఇంకను ప్రజలు యెన్నుకొనిన పార్లమెంటు యేర్పడలేదు. దేశ విభజనకు పూర్వము ఇంగ్లీషువారు యేర్పాటు చేసిన పార్లమెంటు మాత్రమే ఇంకను అక్కడ శాసనాధికారము చెలాయించుచున్నది. ఇటువంటి పాకిస్తాన్ ప్రజాస్వామికమును గూర్చి ధర్మపన్నాలు చెప్పుచు, జనవాక్య నిర్ధారణ సూత్రమునుగూర్చి శుష్కమైన ఉపన్యాసాలు గావించుట మిక్కిలి హాస్యాస్పదము. ఏదియేమైనప్పటికిని, భారత ప్రధానమంత్రి శ్రీజవహర్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటించినట్లు కాశ్మీరులో విదేశ సైన్యాలను భారతదేశము సహించజాలదు. భారత యూనియన్‌లో అంతర్భాగమైన కాశ్మీరులో యే విదేశము యొక్క సైన్యాలుకూడ అడుగు పెట్టుటకు వీలులేదు. ఈ విషయమై సకల భారత ప్రజలు ఏకాభిప్రాయములో నున్నారు. దేశములోని అన్ని రాజకీయ పక్షాలు శ్రీనెహ్రూ కాశ్మీరు విధానమును సంపూర్ణముగా బలపరచుచున్నవి.

## కేరళలో ఎన్నికలు

### అసెంబ్లీసీట్లు 126కు 480 మంది పోటీ

తిరువనంతపురం, ఫిబ్రవరి 6

నవమస్యా రాష్ట్రంగా తయారయిన కేరళలో ఫిబ్రవరి 28 నుండి మార్చి 18 వరకూ ఎన్నికలు జరుగగలవు. సుమారు 75,59,017 మంది ఓటర్లున్నారు. కాగా పార్లమెంటు కు 16 సీటిని, రాష్ట్ర శాసన సభకు 126 సీటిని ఎన్నుకోవలసి ఉంది.

రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పక్షాలు: కాంగ్రెసు, కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్టు పార్టీ ఇవి చాల నియోజక వర్గాలలో పోటీ చేస్తున్నవి. రిపబ్లికన్ పార్టీ సోషలిస్టు పార్టీ మున్నగు యితర పక్షాలు కొన్ని నియోజక వర్గాలలో పోటీ చేస్తున్నవి.

18 పార్లమెంటు స్థానాలకూ 50 మంది అభ్యర్థులు, 126 అసెంబ్లీ స్థానాలకూ 480 మంది అభ్యర్థులా రంగంలో ఉన్నారు. కాంగ్రెసు 123 స్థానాలకు, కమ్యూనిస్టులు 100 స్థానాలకు, వారు బలపరిచే స్వతంత్రులు 12 స్థానాలకు, ప్రజా సోషలిస్టులు 70 స్థానాలకు, ముస్లింలీగ్ పి. ఎస్. పి.తో కలసి 20 స్థానాలకు, పి- ఎస్- పి-చే బలపరచబడే స్వతంత్రులు 10 స్థానాలకూ, రిపబ్లికన్ సోషలిస్టులు 18 స్థానాలకూ పోటీ చేస్తున్నారు. పోటీచేస్తున్న కాంగ్రెస నాయకులలో ప్రముఖులు మాజీ ముఖ్యమంత్రి శ్రీ పనంపల్లి గోవిందమీనన్, మద్రాసు గవర్నర్‌గా నియమింపబడిన శ్రీ ఎ జె జాన్ మినహా మిగిలిన మీనన్ మంత్రివర్గ సభ్యులు గలరు శ్రీ ఎ. ఎం థామస్ తిరిగి లోకసభకు పోటీ చేస్తున్నారు- మాజీ మద్రాసు మంత్రి శ్రీ కె. పి. కట్టి కృష్ణన్ నాయర్ కూడ పోటీ చేస్తున్నారు

భారతదేశంలో తొలి ప్రజా సోషలిస్టు మంత్రి వర్గంలోని ఆర్థిక మంత్రి శ్రీ పి. ఎస్. నాదరాజ పిళ్ళై మినహా మిగిలిన కట్టం తాను పిళ్ళై మంత్రి వర్గ సభ్యులంతా పోటీ చేస్తున్నారు.

శ్రీ ఎ. కె. గోపాలన్ మున్నగు కమ్యూనిస్టు నాయకులు కూడ పోటీ చేస్తున్నారు- ప్రజా సోషలిస్టు నాయకుడు డా॥ కె. బి- మీనన్ ఈసారి లోకసభకు పోటీ చేస్తున్నారు-

# నిర్ణీత కాలానికి మించి పోర్చుగీసు పాలనను సహించమని ఆదేశం యివ్వాలి

## మద్రాసు రాష్ట్ర శాసనసభ

### పోటీలేకుండా యిరువురి ఎన్నిక

మద్రాసు, ఫిబ్రవరి 6

విలింగ్‌డన్ నియోజకవర్గంనుండి శ్రీ ఎం. విలియమ్స్, కల్లియూర్ నియోజకవర్గంనుండి శ్రీ ఎ. నేసమణి అనే యిరువురు కాంగ్రెసు సభ్యులు రాష్ట్ర శాసన సభకు ఎన్నికైనట్లు ప్రకటింపబడినారు. మద్రాసు శాసనసభకు మిగిలిన 203 స్థానాలకూ 685 మంది పోటీచేస్తున్నారు.

గోవింద మీనన్, మద్రాసు గవర్నర్‌గా నియమింపబడిన శ్రీ ఎ జె జాన్ మినహా మిగిలిన మీనన్ మంత్రివర్గ సభ్యులు గలరు శ్రీ ఎ. ఎం థామస్ తిరిగి లోకసభకు పోటీ చేస్తున్నారు- మాజీ మద్రాసు మంత్రి శ్రీ కె. పి. కట్టి కృష్ణన్ నాయర్ కూడ పోటీ చేస్తున్నారు

భారతదేశంలో తొలి ప్రజా సోషలిస్టు మంత్రి వర్గంలోని ఆర్థిక మంత్రి శ్రీ పి. ఎస్. నాదరాజ పిళ్ళై మినహా మిగిలిన కట్టం తాను పిళ్ళై మంత్రి వర్గ సభ్యులంతా పోటీ చేస్తున్నారు.

శ్రీ ఎ. కె. గోపాలన్ మున్నగు కమ్యూనిస్టు నాయకులు కూడ పోటీ చేస్తున్నారు- ప్రజా సోషలిస్టు నాయకుడు డా॥ కె. బి- మీనన్ ఈసారి లోకసభకు పోటీ చేస్తున్నారు-

## పోర్చుగీసు పాలన అంతరిస్తున్నది

### సత్యాగ్రహుల విడుదల దానికి తొలి మెట్టని లోహియా చౌదరి

బొంబాయి, ఫిబ్రవరి 6

గోవా జైలునుండి విడుదల చేయబడిన శ్రీ రామమనోహర్ లోహియా చౌదరి, ఎం- పి- నేడిక్కడ మాట్లాడుతూ భారతీయ సత్యాగ్రహులను విడుదల చేయడం భారతదేశంలో పోర్చుగీసు పాలన అంతరించడానికి తొలి మెట్టని అన్నారు.

పూనానుండి కలకత్తాకు వెళుతూ యిక్కడికి వచ్చిన శ్రీ రామ్ మనోహర్ లోహియా చౌదరి ఒక ఇంటర్వ్యూలో సూచ్యమైనంత తాందరగా పోర్చుగీసు పాలన అంత మొందించాలని యిచ్చుడు గోవన్లు కృతనిశ్చయులైనారని అన్నారు-

గోవా జైళ్ళలో రాజకీయ ఖైదీల పట్ల అధికారుల చూపిన క్రూరత్వాన్ని శ్రీ చౌదరి వివరించారు- వారిని ఐదారుమంది పోలీసులు పరిగణించారు- విచక్షణారహితంగా పోలీసులు ఖైదీలను కొట్టారు-

శ్రీ చౌదరి తన్నీరు బెంగాల్‌నుండి లోకసభకు పోటీ చేస్తున్నారు-అయనకు కాంగ్రెసు పోటీపెట్టడంలేదు-

## భారత ప్రభుత్వానికి శ్రీ గోరే విజ్ఞప్తి

పూనా, ఫిబ్రవరి 6

ఇక ఎంతమాత్రం జాప్యం జరగకుండా గోవా విమోచనానికి తగు చైన చర్యలన్ని గైకొనాలని భారత ప్రభుత్వానికి ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ ఎస్- ఎం- గోరే విజ్ఞప్తి చేశారు.

గోవానుండి మొన్న జరిగిన వారమే విడుదలయిన శ్రీ గోరే గోవానుండి పోర్చుగీసు పాలకుల్ని పారద్రోల దానికి శాంతియుతమైన పద్ధతులన్నీ విఫలం కావడంతో వారిని అవసరమైతే బలప్రయోగంతోనైనా నెట్టి వేయాలని అన్నారు.

తనకూ, తనతోటి విడుదలైన యితర గోవా సత్యాగ్రహులకూ యిక్కడ చేయబడిన సన్మానానికి సమాధానం చెబుతూ శ్రీ గోరే అన్నారు.

సుమారు 10 వేలమంది ప్రజలు అఖిలపక్ష విమోచనసంఘం విచ్చేసిన ఆతిథ్యంలో పాల్గొన్నారు.

ఒక నిర్ణీతకాలానికి మించి భారత భూభాగం (గోవా)లో పోర్చుగీసు పాలనను సహించమని భారత ప్రభుత్వం పోర్చుగీసు ప్రభుత్వానికి చెప్పిన రోజున పోర్చుగీసు వారక్కడ ఉండరు. భారత ప్రభుత్వం బయటి నిశ్చయానికి రావడం గోవా విమోచనానికి అవసరం, ఈ నిశ్చయంలో కాటు అవసరమైతే తన పర్యటిని గైకొనడానికి అన్నివిధాలైన ఏర్పాట్లనూ చేసుకోవాలి.

"భారతసరిహద్దుల్ని పరిరక్షించుకోవడానికి కాకపోతే భారతసైనికదళం ఎందుకు?" అని శ్రీ గోరే ప్రశ్నించారు. ప్రభుత్వం నిరాయుధులైన భారత పౌరులపైన కాల్పులు సాగించగా ప్రజలు యిష్టానికి వ్యతిరేకంగా భారత భూభాగంలోని కొంత భాగాన్ని ఆక్రమించుకొని ఉన్నవిదేశీయులపై కాల్పులు ఎందుకు జరపరాదు? అని ఆయన ప్రశ్నించారు.

గోవా విమోచనానికి భారత ప్రభుత్వం అన్నివిధాలా ప్రయత్నించేటట్లు వారిపై ఒత్తిడి తెచ్చేబాధ్యత భారతప్రజలదని శ్రీ గోరే అన్నారు. ఇతర శాంతియుత పద్ధతులన్నీ విఫలమైతే బలప్రయోగం చేయడానికి వెనుదీయరాదు.

గోవా స్వాతంత్ర్యాన్ని పొందిన భారతావనిలో లీనమయ్యే వరకూ భారత ప్రజలు సమరాన్ని కొనసాగించాలని ఆయన అన్నారు.

రాజారాం పాటిల్-శిరు భాయులి మాయే, శ్రీమతి సింధు దేశ్ పాండే, కె-ఎం- జెథె మున్నగు వారుకూడ ప్రసంగించారు.

## గుర్తు చీటీలపై ఓటర్ల సంతకాలు

### పోలింగు స్టేషనుల వివరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 6

ఈ దినపు 1వ గడిలో చూపబడిన పార్లమెంటరీ నియోజక వర్గాలలో ఒక్క భాగమైనుండి, రెండవ గడిలో పేర్కొనబడినట్టి అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో వుండి, పార్లమెంటు ఎన్నికకు ఏర్పాటు చేయబడినట్టి ప్రతి పోలింగు స్టేషనును ఎన్నికల కమీషన్ నిర్ణయించినట్టి గుర్తు చీటీపై ప్రతి ఓటరును సంతకం పెట్టవలసిందనగాని లేదా వేలిముద్ర చేయవలసిందనగాని ప్రిసైడింగ్ ఆఫీసరు లేక ప్రిసైడింగు ఆఫీసరువల్ల అధికారం పొందినట్టి పోలింగు ఆఫీసరుగాని అడుగవలెనని పోలింగు స్టేషనుగా నిర్ధారణ కేస్తూ ఎన్నికల కమీషన్ ఒక ప్రకటన చేసింది.

పార్లమెంటరీ నియోజక వర్గపు, అసెంబ్లీ నియోజక వర్గపు పేర్లు: నిజాం రాజ్యం: 175 ముషీరాబాదు, 186 జాబ్లీహిల్స్, 184 నిజాంరాజ్యం సిటీ, 185 నిజాంరాజ్యం కంటోన్మెంట్.

హైదరాబాదు: 177 సుల్తానుబజారు, 178 శేరం బజారు, 179 అనపోనర్, 180 హైకోర్టు, 181 సుల్తాన్‌పేట, 182 యాకూత్‌పురా, 183 పత్తర్‌ఘట్టీ.

వరంగల్: 224 వరంగల్, 225 ధర్మసాగరం.

విశాఖపట్నం: 33 విశాఖపట్నం రాజమండ్రి: 36 రాజమండ్రి.

విజయవాడ: 70 విజయవాడ నార్త్, 71 విజయవాడ సౌత్.

గుంటూరు: 91 గుంటూరు-1 92 గుంటూరు-2 తెనాలి: 44 తెనాలి.

## దేశంలో 9 లోకసభ, 28 అసెంబ్లీ సీట్లకు పోటీలేని ఎన్నిక

### అందు రెండు అసెంబ్లీ సీట్లు మినహా మిగిలినవన్నీ కాంగ్రెస్‌కే లభించినవైనం

బొంబాయి, ఫిబ్రవరి 6

మొత్తం దేశం లోకసభకు 9 గురు, రాష్ట్ర శాసన సభలకు 28 గురు పోటీలేకుండా ఎన్నుకోబడినారు. వాటిలో రెండు శాసనసభ స్థానాలు మినహా మిగిలినవన్నీ కాంగ్రెసుకు లభించినవి.

లోకసభ స్థానాలలో ఆంధ్రప్రదేశ్ 4, మధ్య ప్రదేశ్ 1, మైసూరు 1, అస్సాం 2, బిహార్ 1, పోటీలేకుండా కాంగ్రెసువచ్చినవి.

రాష్ట్ర శాసనసభ స్థానాలలో బొంబాయి 3, అస్సాం 6 ఆంధ్రప్రదేశ్ 4, మైసూరు 7, మధ్య ప్రదేశ్ 2, ఒరిస్సా 1, రాజస్థాన్ 1, మద్రాసు 2, కేరళ 1, యు- పి 2 పోటీలేకుండా వచ్చినవి.

ఎన్నికైన స్వతంత్రులు కేరళలో శ్రీ ఉమేశ్ రావు, మైసూరులో శ్రీ జె. సర్వేశ్.

ఎన్నికైన వారిలో ఆంధ్రప్రదేశ్ మంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు, మైసూరు మంత్రి శ్రీ కడిదల్ మంజప్ప, రాజస్థాన్ మంత్రి శ్రీ జామోదర్ లాల్ వ్యాస్ ఉన్నారు.

ఆంధ్ర, మధ్యప్రదేశ్, బంగాల్ శాసన సభలకు ఒకో సీటు పోటీలేకుండా ఎన్నుకోబడినది.

మైసూరు శాసనసభకు ఎన్నికైనవారిలో కర్ణాటక ప్రాంతీయ కాంగ్రెసు పక్ష అధ్యక్షుడు మాజీ హైదరాబాద్ మంత్రి అయిన అన్నారావు గణముఖ, ఎం. విరూపాక్షప్ప గలరు జామినేపల్లి దాఖలు చేసిన తరువాత కుందుర్ రుద్రప్ప అదేస్థానికి వ్యతిరేకంగా నామినేషన్లు దాఖలుచేసిన అభ్యర్థి మరణించగా రుద్రప్ప ఎన్నుకోబడినారు.

## వరంగల్‌లో గవర్నర్ త్రివేదీ పర్యటన

(స్వకీయ విలేఖరి)

వరంగల్, ఫిబ్రవరి 6

గవర్నర్ శ్రీ సి-యం త్రివేది ఫిబ్రవరి 6వ తేదీన వరంగల్లు జిల్లాలో మూడు రోజుల పర్యటనార్థమైవచ్చినారు. వారు ఈ మూడురోజుల కార్యక్రమాలలో మొదటి రోజున పురపాలకసంఘ సన్మాన సభలో పాల్గొని తర్వాత వరంగల్ కోటర్ క్లబ్ వారిచే విచ్చేటు చేయబడిన సమావేశంలో పాల్గొన్నారు. రేపు ఉదయం బయలుదేరి ములుగు సాయుధ కేంద్రం సందర్శించి అక్కడి పరిస్థితుల నన్నింటిని వివరం తెలుసుకొనగలరు రామప్ప దేవాలయమును సందర్శించి తిరిగి వరంగల్ చేరుకొనగలరు. మూడవ రోజు శ్రీ త్రివేదిగారు వరంగల్లు డిగ్రీ కాలేజ్ ఆడిటోరియం భవనమునకు శంకుస్థాపనచేసి అధికారుల క్లబ్బులో విచ్చేటు చేయబడిన విందులో పాల్గొని తిరిగి హైదరాబాద్ వెళ్ళగలరు.

## కాశ్మీర్‌లో విదేశీ సేనల అడుగిడనివ్వం

### తుది రక్తపు బొట్టును ధారపోయగలమని డోగ్రా ప్రకటన

జమ్ము, ఫిబ్రవరి 6

మేము జరపించిన తన్నాత సమ్మేళనములో కాశ్మీర్‌లో విదేశీ సైన్యాలు కాలుపెట్టకుండ అడ్డుపడుతామని పండిత్ ప్రేమ్‌నాథ్ డోగ్రా ఇక్కడ ప్రకటించారు.

మా పంట్లోగల రక్తపు తుదిబొట్టునూడా పాకిస్తాన్ కాంక్షించే విదేశీ సైన్యాలు కాశ్మీర్‌లో ప్రవేశించకుండా నిరోధించుటకు ధారపోయగలము అని అన్నారువీరు. శ్రీ డోగ్రా జమ్ము-కాశ్మీర్ ప్రజా పరిషత్తు అధ్యక్షుడు. కాశ్మీరు ప్రజల ప్రధాని నెహ్రూ మరియు షేక్ అబ్దుల్లా మహమ్మద్ అండతో పూర్తిగా గలర్మని తెలిపారు- ఎట్టి పరిస్థితుల్లోనూడా విదేశీ సైన్యాలు అడుగుపెట్టనివ్వం అని వివరించారు.

పాకిస్తాన్ కోర్కె ప్రకారం కాశ్మీర్‌లో విదేశీ సేనల ప్రవేశించనిచ్చినందున ఎట్టి దుష్ఫలితాల నిర్వచగలవో వివరిస్తూతాము భద్రతా మండలి అధ్యక్షునికి వ్రాశామని అన్నారు. కాశ్మీర్ సక్రమంగా న్యాయంగా భారతదేశంలో చేరినదికాబట్టి తిరిగి ప్లెబిసైట్ జరపాలన ప్రశ్నే నిర్వచడాలదు అని అన్నారు డోగ్రా-

## పోర్చుగీసు పాలన అంతరించాలి

### భారత ప్రభుత్వానికి శ్రీ గోరే విజ్ఞప్తి

పార్లమెంటరీ నియోజక వర్గాలలో ఒక్క భాగమైనుండి, రెండవ గడిలో పేర్కొనబడినట్టి అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో వుండి, పార్లమెంటు ఎన్నికకు ఏర్పాటు చేయబడినట్టి ప్రతి పోలింగు స్టేషనును ఎన్నికల కమీషన్ నిర్ణయించినట్టి గుర్తు చీటీపై ప్రతి ఓటరును సంతకం పెట్టవలసిందనగాని లేదా వేలిముద్ర చేయవలసిందనగాని ప్రిసైడింగ్ ఆఫీసరు లేక ప్రిసైడింగు ఆఫీసరువల్ల అధికారం పొందినట్టి పోలింగు ఆఫీసరుగాని అడుగవలెనని పోలింగు స్టేషనుగా నిర్ధారణ కేస్తూ ఎన్నికల కమీషన్ ఒక ప్రకటన చేసింది.

పార్లమెంటరీ నియోజక వర్గపు, అసెంబ్లీ నియోజక వర్గపు పేర్లు: నిజాం రాజ్యం: 175 ముషీరాబాదు, 186 జాబ్లీహిల్స్, 184 నిజాంరాజ్యం సిటీ, 185 నిజాంరాజ్యం కంటోన్మెంట్.

హైదరాబాదు: 177 సుల్తానుబజారు, 178 శేరం బజారు, 179 అనపోనర్, 180 హైకోర్టు, 181 సుల్తాన్‌పేట, 182 యాకూత్‌పురా, 183 పత్తర్‌ఘట్టీ.

వరంగల్: 224 వరంగల్, 225 ధర్మసాగరం.

విశాఖపట్నం: 33 విశాఖపట్నం రాజమండ్రి: 36 రాజమండ్రి.

విజయవాడ: 70 విజయవాడ నార్త్, 71 విజయవాడ సౌత్.

గుంటూరు: 91 గుంటూరు-1 92 గుంటూరు-2 తెనాలి: 44 తెనాలి.

## శ్రీఅయ్యదేవరవారి సంపత్తి దానం

### తమ సెలవరి వేతనంలో పన్నెండవభాగం

హైదరాబాద్, ఫిబ్రవరి 6

ఆంధ్రప్రదేశ్ శాసనసభాస్పీకర్ అయ్యదేవర కాళేశ్వరరావుగారు తమ వేతనంలోపన్నెండవ భాగాన్ని సంపత్తిదానంచేశారు.

## తూర్పు పాకిస్తాన్‌లో ప్లెబిసైట్ జరపాలి

### పాకిస్తాన్‌కు ఉర్దూకవి సవాల్

నాగపూర్, ఫిబ్రవరి 6

ప్రముఖ ఉర్దూకవి మౌలానా సలీక్ తూర్పు పాకిస్తాన్‌లో ప్లెబిసైటును జరపవలసిందిగా నేడు పాకిస్తాన్‌ను సవాలుచేశారు.

పాకిస్తాన్ ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్‌నుండి వెలువడిన ఉత్తరవులను ఉపసంహరించుకొని ప్లెబిసైటును జరిపితే తగిన సమాధానం అర్థంకగలదనియు అన్నారు.

పాకిస్తాన్ కాశ్మీర్ ప్లెబిసైటు జరపాలని అంటున్నదనీ, "ఆజాద్ కాశ్మీర్" అనబడేదానిలోముఖ్యభాగాలలోగాని మరే ప్రాంతంలోగాని వారు ప్లెబిసైట్ జరిపితే అసలంతియం బయటపడగలదని ఆయన అన్నారు.

## విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గం

### ఒక స్వతంత్రుని ఉపసంహరణ

విజయవాడ, ఫిబ్రవరి 6

